జగ్గయ్య, రావు గోపాలరావు, రాజబాబు, రంగనాథ్, చంద్రమోహన్, ప్రభాకరరెడ్డి
రావి కొండలరావు, మాస్టర్ రాము – ప్రభ, సంగీత, ప్రవీణ, శాంతాదేవి

అతిథి నటులు : ఆనందమోహన్, గోకిన రామారావు, అర్జా జనార్ధనరావు మరియు పార్వతి

టెక్నీషియన్స్

మూలకథ	కారైక్కుడి నారాయణన్	పబ్లిసిటి డిజైన్స్ :	సుమ-ప్రెస్‌రిలేషన్స్-పి. హరనాథ్
మాటలు	గోపి, యన్. ఆర్. నంది	సంగీతం	సత్యం
పాటలు	గోపి, దాశరధి, అప్పలాచార్య	ఎడిటింగ్	నరసింహారావు
ప్లేబ్యాక్	యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల ఎస్. జానకి, బి. వసంత, మోహనరాజు, రమేష్	నృత్యం	రాజు - శేష
		స్టిల్స్	మోహన్‌జీ జగన్
రికార్డింగ్	మోహనసుందరం (వాహిని)	డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ :	సుఖదేవ్
రికార్డింగ్ & రీరికార్డింగ్	కోటేశ్వరరావు (జెమిని)	సహ నిర్మాత	యస్. ఉమామహేష్ M. Sc.,
స్టూడియోస్	వీనస్ - ప్రసాద్	నిర్వహణ	యం. డి. ఛాంద్‌బాషా
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	కె. వెంకట్రావ్ (SIMPPIC)	స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ :	నిర్మాత :
అసోసియేట్ డైరెక్టర్ :	యం. బాలు	**పి. డి. ప్రసాద్**	**టి. అప్పుదాస్**

శ్రీ పద్మనాభ, విజయవాడ-3.

"పెద్దన్నయ్య" చెప్పిన కథ

లోకంలో మనుషులు రెండు రకాలు "బ్రతకటానికి డబ్బుకూడా కావాలి" అనుకునేవాళ్ళు, "బ్రతుకంటే డబ్బే" అని నమ్మేవాళ్ళు, కాని నా దృష్టిలో డబ్బు ఓ మారణాయుధం! హాలా హలం! ఒక రకంగా నా తండ్రి ఆత్మహత్యే నా యీ వుద్దేశానికి ప్రేరణ కావచ్చు.

ఆ రోజుల్లో మా నాన్నగారు మిథ్యా గౌరవాన్ని శాశ్వతమని భావించి, అందినంతవరకు అప్పులు చేశాడు. తీర్చే అవకాశం లేకపోయింది. చివరికి అదే అప్పు, ఆయన అమితంగా ప్రేమించే పరువు ప్రతిష్ఠల్ని నడిబజారులో వేలం వేసింది. ఆ అవమానాన్ని భరించలేక ఆయన ఆత్మహత్య చేసుకున్నారు.

అప్పుడు నా వయసు పధ్నాలుగు సంవత్సరాలు. నా తమ్ముడు గోపీకి పదేళ్ళు. చెల్లి ఉమకు మాటలు వచ్చీరాని వయసు - నేనేం చేయాలి? ఐనా ఆత్మ గౌరవాన్ని కాపాడుకుంటూ నేను చెయ్యకలిగిన పనులన్నీ చేశాను. రాత్రింబగళ్ళు కష్టించి స్వార్జితంతో ఓ చిన్న ప్రింటింగు ప్రెస్సు పెట్టుకోగలిగాను. పిల్లల్ని పెద్దవాళ్ళను చేశాను. నేనూ ఒకింటివాణ్ణయ్యాను. నా భార్య పేరు లక్ష్మి. ఆమెకూడ గోపీని వుమని తన బిడ్డల్లాగా ప్రేమించి పెద్దచేసింది. ఇప్పుడు గోపీ ఒక మెకానిక్కు షెడ్డులో పనిచేస్తున్నాడు. ఉమ ఓ స్కూల్లో టీచర్. మా జీవితాలు హాయిగా ఆనందంగా సాగిపోతున్నాయి. ఇలా వుండగా....

'చెల్లెలు' చెప్పిన కథ

నేను లక్షాధికారి రాఘవరావుగారబ్బాయి శ్యాంబాబును ప్రేమించాను. యీ విషయం అన్నయ్యతో చెప్పాలంటే నాకు ధైర్యం చాలలేదు. కాని ఆయనే పసిగట్టి నన్ను నిలదీశాడు. అవునన్నాను. అంతస్తుల అడ్డు తెరలు మా జీవితాల్లో ఏ తుఫానులను కొనితెస్తాయో అని ఆయన మధనపడ్డాడు.

కాని శ్యాంబాబు రాఘవరావుగారి ఏకైక సంతానం కావటంవలన, రాఘవరావుగారు కాదనలేక నిశ్చయ తాంబూలాలు పుచ్చుకునేందుకు మా యింటికి వచ్చారు. నేనెంతో సంతోషపడ్డాను. కాని అంతస్తుల అడ్డుతెరలే మా పెద్దన్నయ్యకు - కాబోయే మామగార్కి మధ్య

వచ్చి నిలిచాయి. ఫలితంగా రాఘవరావుగారు కోపంగా వెళ్ళిపోయారు. నేనదిభరించలేకపోయాను. ఆ కోపంలో ఆ వుద్రేకంలో దేవతల్లాంటి అన్నా వదినలను అనరాని మాటలని పుట్టిల్లు వదలి వచ్చేశాను. సరాసరి శ్యాంబాబు యింటికి వచ్చి గడపదాటి అడుగుపెట్టబోయేసరికి "ఆగు" అని రాఘవరావుగారి కంఠం విన్పించింది. అన్నయ్య మీద పగతో నేనాయింట కాలుపెట్టటానికి వీల్లేదన్నారు.

యిప్పుడు నేనేం కావాలి ?!! నాకేది దారి ?!?

పుట్టిల్లా ?.... మెట్టిల్లా ?

'తమ్ముడు' చెప్పిన కథ

మా కుటుంబానికి జీవనాధారమైనటువంటి ప్రింటింగ్ ప్రెస్సు కాలిపోయింది. తమ చేతులమీదగా చెల్లెలి పెళ్ళి చేసి అచ్చటా ముచ్చటా చూద్దామనుకొన్న అన్నా వదినలను మా చెల్లెలు ఎదిరించి వెళ్ళిపోయింది. దాంతో మా అన్నయ్య యించుమించు పిచ్చివాడైపోయాడు. నాకూ వున్న వుద్యోగంకాస్తా వూడిపోయింది. ఆర్థికమైన యిబ్బందులు మమ్మల్ని చిక్కుల్లోకి నెట్టాయి. అయినా అప్పుచెయ్యకూడదనేదే మా అన్నయ్య నియమం.

ఒకరోజు నేనె తెగించి, ఏమైనా జరగనీ అనుకొని అప్పుచేసి ఒక టాక్సీ కొన్నాను. అన్నయ్య తిరిగి యిచ్చేయమన్నాడు. నేను యివ్వనన్నాను. కష్టించి మా కుటుంబాన్ని నేనే నిలబెట్టాలని దృఢంగా నిశ్చయించుకొన్నాను. అందుకే అన్నయ్యను వదినను కూడ దూరం చేసికొని వచ్చేశాను .... ?!?

'వదిన' చెప్పిన వ్యథ

ఒకప్పుడు మా యింటిని చూసి నా కన్నా అదృష్టవంతు లెవరని పొంగిపోయేదాన్ని. కాలానికి కన్ను కుట్టిందేమో ! కమ్మని సంసారంలో కలతలు రేపింది. మేము కన్నబిడ్డల్లాగా పెంచుకున్న వుమా గోపీ మమ్మల్ని నిర్లక్ష్యంచేసి వెళ్ళిపోయారు. ఎంతో మనోనిబ్బరంకల మా వారు రోజురోజుకీ పిచ్చివారిలా తయారవుతున్నారు. ఏమిటీ విపరీతం ! గడచిపోయిన వెన్నెలలు మళ్ళీ మేం చూడగల్గుతామా ?!? పట్టుదలతో విడిపోయిన అన్నా చెల్లెలు ఒకటౌతారా ?!? అప్పు చెయ్యటం తప్పుకాదని మా గోపీ ఋజువుచేస్తాడా ?!? మీ రెవరైనా మా గోపీని వుమను చూస్తే.... నేనొక్కసారి రమ్మన్నానని చెప్తారా ! పోనీ ఎలావున్నారో నాకొక్కస్త చెప్తారా ! చెపుతారుకదూ !!

పాట

అతడ

ఆమె

అతడు
ఆమె
అతడు
ఆమె
ఇద్దరు
ఆమె
అతడు

★ పాటలు ★

పాట 1

రచన : గోపి

పాడినవారు : మోహన్‌రాజు, ఎస్. జానకి

అతడు : అన్నా వదిన మాకోసం
అమ్మా నాన్నగ నిలిచారు
ఆమె : మా కంటికి నీరే రాకుండా
అల్లారు ముద్దుగా పెంచారు ॥అన్నావదిన॥
అతడు : తల్లీతండ్రీ గురువూ దైవమన్నారూ
ఆమె : దేవతలకు దేవతలై మీరున్నారూ
అతడు తల్లీతండ్రీ గురువూ దైవమన్నారూ
ఆమె : దేవతలకు దేవతలై మీరున్నారూ
ఇద్దరు : మీ చలువే కావాలీ జన్మజన్మకూ ॥అన్నావదిన॥
ఆమె : వదిన కరుణ గంగానదితో పోలినదీ
అతడు : అన్న మనసు నిండు యమునలా తొణకనిదీ
ఆమె : వదిన కరుణ గంగానదితో పోలినదీ
అతడు : అన్న మనసు నిండు యమునలా తొణకనిదీ
ఇద్దరు : మా కలలూ పండించే సంగమం యిదీ
॥అన్నా వదిన॥
అతడు : ఒకరి చూపు ఒకరికి దీపం మా యింటా
ఆమె : మమత తప్ప కలతే తెలియ దీయింటా
అతడు : ఒకరిచూపు ఒకరికి దీపం మాయింటా
ఆమె : మమత తప్ప కలతే తెలియదీ యింటా
ఇద్దరు : అన్నయ్యే నిలిచాడు చుక్కానిగా ॥అన్నావదిన॥

పాట 2

రచన : దాశరధి

పాడినవారు : పి. సుశీల

చందమామకన్నా చక్కని చిన్నా
వెన్నెల నించెనురా మా యింటిలో
మా వలపులు పండెనురా నీ రాకతో- ॥చందమామ॥

ఓ బాబూ .... మా బాబూ
ఓ బాబూ .... మా బాబూ
రారా కన్నా బుడి బుడి నడకలతో
మీ నాన్నగారు మురిసిపోవు నడవడితో
దిన మొక కళగా వికసించాలీ
ఇంతై అంతై వర్ధిల్లాలి- ॥చందమామ॥

ఎన్నో ఎన్నో చదువులు చదవాలి
నిను కన్నవారి ఆశలన్ని తీర్చాలి
ఈ జగమంతా నిను మెచ్చాలి
మీ అమ్మా నాన్న గర్వించాలి- ॥చందమామ॥

ఓ బాబూ .... మా బాబూ
ఓ చిన్నా .... మా కన్నా !

పాట 3 రచన : గోపి

పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

అతడు : ఎటు చూసినా ఒక బొమ్మే కనిపించింది
ఆ కళ్ళలో నా బొమ్మే కదలాడింది

ఆమె : ఎటు చూసినా ఒక బొమ్మే కనిపించింది
ఆ కళ్ళలో నా బొమ్మే కదలాడింది ॥ఎటు॥

అతడు ; పదునాలు కళలందు - ఏ చిత్ర కళవో
ఏ శిల్ప కలలందు - నెలకొన్న చెలివో
ఏ జన్మ పుణ్యాన నను చేరినావో ॥ఎటు॥

ఆమె : నా గుండె గుడిలోన - నీ రూపు వెలసె
నిను చేర నా గొంతు - రాగాలు పలికె
వేచేను వెయ్యేళ్ళు నీ తోడు కొఱకె
॥ఎటు చూసినా॥

పాట 4 రచన : గోపి

పాడినవారు : పి. సుశీల

తల్లిగా చెబుతాను మంచిమాట
తెలివిగా దిద్దుకో బ్రతుకుబాట ॥తల్లిగా॥

ఆడ మనసు కోరుకునే కోరి కొక్కటే
అమ్మా అని నోరారా నువ్వు పిలుచుటే
ఆడ మనసు కోరుకునే కోరి కొక్కటే

పాట

అతడు
ఆమె
అతడు
ఆమె
అతడు

అమ్మా అని నోరారా నువ్వు పిలుచుతే
నీ నీడలో తాను రాలిపోవాలి
పోయినా నీ లోన మిగిలిపోవాలి ॥తల్లిగా॥


మమతలోని తియ్యదనం చదువుకో
బ్రతుకులోని గొప్పదనం తెలుసుకో
మమతలోని తియ్యదనం చదువుకో
బ్రతుకులోని గొప్పదనం తెలుసుకో
నడతలో నిండుదనం నీకు రావాలి
నలుగురూ నీ వెంట నడచి రావాలి ॥తల్లిగా॥

పాట 5 రచన : అప్పలాచార్య

పాడినవారు : రమేష్, బి. వసంత

అతడు : ఏయ్ .... !
ఆమె : ఏటేటి ?
అతడు : ఆఁ....!
ఆమె : అచ్చా !
అతడు : హేయ్ చేసుకుందామా లవ్వు చేసుకుందామా-
నాలో నిన్నూ నీలో నన్నూ
చూసుకుందామా ॥చేసుకుందా॥
ఆమె : నా సోకూ నీ రీకూ రైటైపోనాయీ
ఆతడు : నా మనసూ నీ వయసూ ఒకటై నిలిచాయి
ఆమె : ఈ ఏసం ఈ మోసం అంతా నీ కోసం
అతడు : నీ తోడే లేకుంటే బ్రతుకే ఉపవాసం
అతడు : తలలో తెలివే మిగిలుంటే
ఒకరికి ఒకరై కలిసుంటే
ఆమె : రాతలు రాసిన బెమ్మయ్యే
లబ్బరు తెచ్చి సెరిపెయ్యాలి ॥చేసు॥
ఆమె : మీ అయ్య జేజయ్యా మననేం జేస్తారు
అతడు : నీ ఒళ్ళో నేనుంటే సంతోషిస్తారు
ఓ మైనా ఇకపైనా తమాష చూపిస్తాం
ఆమె : ఎవరన్నా ఏమన్నా ఫల్టీ కొట్టిస్తాం
ఏసిన పతకం పారిందీ - కూరల బేరం తీరిందీ
అతడు : ప్రాణం తీసే యముడైనా
ప్రేమతో వచ్చి దీవించాలి ॥చేసు॥





పాంచజన్య ప్రొడక్షన్స్
పెద్దన్నయ్య
స్క్రీన్ ప్లే
దర్శకత్వం: పి.డి. ప్రసాద్
నిర్మాత: టి. అప్పదాస్
నిర్వహణ: యం.డి. బాంద్ బాషా సహనిర్మాత: ఎస్. ఉమామహేష్
లక్ష్మీ ఫిలింస్